సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,13 జూలై 2024

సుంకర ఫౌండేషన్‌కు అభినందనలు : జ్యోతుల

ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ : మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించేందుకు డా. వినయ్ సుంకర ఫౌండేషన్ సంస్థ ప్రోత్సాహాన్ని అందిస్తోందని మాజీ జెడ్పిటిసి సభ్యులు జ్యోతుల పెదబాబు మహిళలకు సూచించారు. ఏలేశ్వరం మండలం లింగం పర్తి గ్రామంలో ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణలో సుంకర వీరలక్ష్మి శిక్షకురాలుగా పనిచేస్తుండగా సుమారు 60 మంది మహిళలుఈ శిక్షణ పొందడానికి హాజరయ్యారు. మేనేజింగ్ ట్రస్టీ సుంకర నాగేశ్వరరావు, సుంకర వీరాస్వామి,చిక్కాల లక్ష్మణరావు పెంటకోట శ్రీధర్ తెలుగు యువత అధ్యక్షులువీఆర్పో పడాల ప్రభాకర్ నూకతాటి ఈశ్వరరావు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి విజయ్ కుమార్, కట్టా రంగబాబు,చిదంబరం తదితరులు హాజరయ్యారు. డా. వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.ఈ మండలం లో ఇప్పటికీ 4 చోట్ల మగ్గం శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి కుటుంబ ఆదాయలకి తోడ్పాటు అందించాలని సూచించారు. ఆర్థికంగా ఉపాధి కలించడం తమ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధగా శిక్షణ అవలంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివాన్ చెరువు నుండి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గరికిపాటి డవలపర్స్ మాయపై

రెవిన్యూ కన్నెర్ర



- గ్రీన్ విలేజ్ ప్రాంగణంలో రెవిన్యూ బృందం విచారణ
- భూమార్పిడి చేయకుండా కొంతమేర వ్యవసాయ భూమిని ప్లాట్లుగా చేసినట్లు నిర్ధారణ..
- రెవిన్యూ బృందానికి సహకరించని గరికిపాటి వేంకటేశ్వరరావు
- గ్రీన్ విలేజ్ అంతా అక్రమాల పుట్టే..!-తవ్వేకొద్దీ అక్రమాలు బయటకు వస్తూనే వున్నాయి..!
- అమాయకులకు ఎంత మేర అమ్మకాలు చేసారన్నది తేలాలి..
- అనధికార లే-అవుట్, కట్టడాలు, రోడ్లు, డ్రైన్లు, గోడలు తొలగించాలని నోటీసులు అందజేత...
- 40 యకరాల్లో అక్రమంగా ఫామ్ ల్యాండ్ పేరుతో గ్రీన్ విలేజ్ మాయపై విజిలెన్స్ ఆరా..!
- మామూళ్ళమత్తులో రుడా విసి బాలస్వామి?

జాతీయ తెలుగు దినపత్రిక సూర్యలో ప్రచురితమైన కథనంతో రెవిన్యూ, పంచాయితీ అధికారుల్లో కదలికొచ్చింది... ఇదే కథనంతో 40 యకరాల గ్రీన్ విలేజ్ మాయపై గరికిపాటి డవలపర్స్ బరితెగింపుపై విజిలెన్స్ ఎస్పీ సుబ్బారెడ్డి వివరాలు సేకరిస్తున్నారని తెలుస్తోంది. రాజమహేంద్రవరం అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ బాలస్వామి ఇంకా నిద్రమత్తులోనే ఉన్నారు. 40 యకరాల్లో ఇష్టారీతిన గరికిపాటి డవలపర్స్ చేస్తున్న బరితెగింపుకి ఆయన సహకారం పూర్తిగా ఉన్నట్లుగా చెబుతున్నారు. ఈ అవినీతి వల్ల ప్రభుత్వ ఖజానాకి లక్షల్లో కట్టాల్సిన ఫీజులు రాకపోగా... సుమారు నాలుగు యకరాల సామాజిక స్థలానికి మంగళం పలికింది.. ఇదే కాకుండా ఊరు చివర వ్యవసాయ భూమిని కారుచవకగా కొనుగోలు చేసిన గరికిపాటి డవలపర్స్ ఫాం ల్యాండ్ గ్రీన్ విలేజ్ పేరుతో స్థలాలుగా విడదీసి రోడ్లు డ్రైన్లు మొత్తం వ్యవసాయ క్షేత్రం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి అనధికార లేఔట్‌గా కోట్లాది రూపాయలకు స్థలాలను అమాయకులకు అంటగట్టారట, అంటగడుతున్నారు.

సూర్య కథనంతో మాయ వెలుగులోకి రావడంతో రెవిన్యూ, పంచాయితీ, విజిలెన్స్ కన్నెర్ర చేయడంతో రుడా అధికారులు, అక్రమ నాన్ లేఅవుట్‌దారుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. రుడా అధికారులే గరికిపాటి డవలపర్స్ అక్రమాలను ప్రోత్సహిస్తూ.. అవినీతితో అంటకాగుతూ అక్రమ వెంచర్‌దారులను ప్రోత్సహిస్తూ.. గరికిపాటి డవలపర్స్ యాజమాన్యాన్ని రాబందుల్లా పీక్కుతింటూ కోట్లు కొల్లగొడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.. అమాయకులను మోసం చేస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమాలకు కారణమవుతున్నగరికిపాటీస్ గ్రీన్‌విలేజ్‌లో అక్రమ నిర్మాణాలను, రోడ్లు, డ్రైవింగ్లు తొలగించాలని.. కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు అవినీతి అధికారులపై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు... గరికిపాటి డవలపర్స్ బరితెగింపుపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బూర్యో అందించిన క్షేత్రస్థాయిలో కథనం...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

వెంటనే ఎన్నికలు జరపాలి

- పంచాయతీలపై మాజీల పెత్తనం
- పంచాయతీరాజ్ మంత్రి పట్టించుకోవాలి
- అటు కార్పొరేషన్‌లోను లేదు.. ఇటు పంచాయతీలుగా లేవు

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రూరల్ మండల పరిధిలోని చీడిగ, ఇంద్రపాలెం, వలసపాకల, వాకలపూడి, రమణయ్యపేట, తూరంగి ఈ ఆరు పంచాయతీలకు 2012 నుంచి ఎన్నికలు జరగ లేదు. 2011లో ఆఖరి పాలకవర్గం కాలపరిమితి ముగిసింది. అపుడు వీటిని కాకినాడ నగరపాలక సంస్థలో విలీనం చేయాలని పాలకవర్గం లేకుండా కార్యదర్శులతో తీర్మానం చేయించారు. దీనిపై స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు స్టేటస్ కో ఇచ్చింది. అప్పటినుంచి ఎన్నికలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో 13 సంవత్సరాల నుంచి ఈ ఆరు పంచాయతీల ప్రజలు అటు పంచాయతీ పాలకవర్గం లేక ఇటు నగరపాలక సంస్థ పట్టించుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యేకు చెబితే తప్ప ఈ ఆరు పంచాయతీలలో నయా పైసా విడుదల కావడం లేదు. తీవ్ర మంచినీటి ఎద్దడి. కార్పొరేషన్ పట్టించుకోవడం మానేసింది అని మహిళలు కన్నీరు పెట్టుకుంటున్నారు. పౌర సంక్షేమ సంఘం పేరిట దూసర్లపూడి రమణరాజు వీటిని కార్పొరేషన్‌లో కలపాలని డిమాండ్ చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 13 సంవత్సరాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో ఈ పంచాయతీలు కునారిల్లుతున్నయి. అడిగే నాథుడు లేడు. పాలకవర్గం లేవు. అధికారులు ఇష్టారాజ్యంగా నిధులు ఖర్చు చేస్తున్నారని ఈ గ్రామపంచాయతీ పరిధిలో నివసించే ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఆరోపిస్తున్నారు. మాకు పంచాయితీలు చాలు. కార్పొరేషన్ వద్దు. దీనివల్ల పన్నులు పెరగడం తప్ప ఎలాంటి సౌకర్యం ఉండదు అంటున్నారు. పైగా పంచాయతీ ఉంటే దగ్గరలో కార్యదర్శి ఉంటారు. సచివాలయాలు ఉన్నాయి. కార్పొరేషన్‌లో విలీనం చేస్తే ఎక్కడో ఉన్న కార్పొరేషన్ కార్యాలయంకు వెళ్ళాలి. అక్కడకి వెళితే స్మార్ట్ సిటీ అంటారు. పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఆయన పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నారు. ఆయన జిల్లా అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఏదైతే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పవన్ కళ్యాణ్ పాటుపడుతున్నారో అదే విషయం దృష్టిలో పెట్టుకుని ఈ ఆరు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కేవలం ఈ గ్రామాల పరిధిలో పరిశ్రమలు ఉండడం, అధిక సంఖ్య అధిక మొత్తంలో పన్నుల రూపంలో ఆదాయం రావడంతో వాటిని కార్పొరేషన్ కైవసం చేసుకునేందుకే విలీనం ప్రక్రియ తెరపైకి తెచ్చిందని పలువురు మేధావులు ఆరోపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పూర్తిస్థాయిలో సమీక్ష జరిపి తక్షణమే ఆరు పంచాయతీలకు ఎన్నికలు జరిపే విధంగా చర్యలు తీసుకుని, తమకు చట్టపరంగా రావలసిన హక్కులు, విధులు వచ్చే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసే పవన్ కళ్యాణ్ దృష్టికి వీటిని తీసుకెళ్తామని మాజీ సర్పంచ్ ఒకరు వెల్లడించారు.

భవిత కేంద్రాన్ని పరిశీలించిన స్టేట్ ఇన్‌క్లూజీవ్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ డా.వై.నరసింహం

పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్: పెద్దాపురం పట్టణంలో స్థానిక భవిత కేంద్రాన్ని (దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల)ను శుక్రవారం స్టేట్ ఎన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ డా.వై.నరసింహం, జిల్లా సహిత విద్య సమన్వయకర్త చామంతి నాగేశ్వరరావుతో కలసి పరిశీలించారు. దీనిలో భాగంగా భవిత కేంద్రంతో పాటు చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశీలించారు. అలాగే రికార్డులను, భవిత డాక్యుమెంటేషన్ తనిఖీ చేయడం జరిగింది. అలాగే టీచింగ్ లెర్నింగ్ మెటిరియల్ క్రింద పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఇ.ప్రభాకర శర్మ, వి.ఆర్.కె.చౌదరి, భవిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, ఆనందరావు, భవిత విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధికి అందరూ సహకరించాలి

- నిమ్మకాయల

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రాథమిక పాఠశాలల్లో విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావలసిందిగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప కుమారులు నిమ్మకాయల రంగనాథ్ పిలుపిచ్చారు. స్థానిక ప్రకాశం మునిసిపల్ పాఠశాలలో కొత్త భాస్కరరావు సహకారంతో పిల్లలందరికీ నోట్ పుస్తకాలు, ఇతర విద్యాసామగ్రిని రాజా సూరిబాబుతో కలిసి నిమ్మకాయల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యనభ్యసించే విధంగా పిల్లలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులదని చెప్పారు. ప్రభుత్వ పరంగా పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సుశిక్షితులైన ఉపాధ్యాయుల కూడా ఉన్నారని, విద్యాభివృద్ధి ద్వారానే సమాజం మరియు దేశాభివృద్ధి జరుగుతుందన్నారు.

ఎంతో విలువైన పుస్తకాలను, ఇతర సామగ్రిని అందించిన భాస్కరరావును ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రతి ఒక్కరు సమాజానికి ఏదో రూపంగా సేవలందించడం బాధ్యతగా భావించాలని సూచించారు.రాజా సూరిబాబు మాట్లాడుతూ దాతల సహకారం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఎంతో అవసరమని, ఆ దిశగా సేవలందించాల్సిందిగా కోరారు. కొత్త భాస్కరరావు ఈ విధమైన సేవలు చేయడం యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని సూచిస్తూ అందరూ తమకు తోచిన విధంగా సమాజానికి సేవ చేయాలని కోరారు.కొత్త గిరీష్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడారంగంలోనూ రాణించే విధంగా దాతలు సహకారాన్ని అందించిన యెడల ఆరోగ్యవంతమైన యువతీ యువకులను సమాజానికి అందించిన వారు అవుతామని చెప్పారు. క్రీడారంగంలో తాము ఇప్పటికే అనేక శిక్షణా కార్యక్రమాలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని గుర్తు చేస్తూ పాఠశాల యాజమాన్యం కోరితే ఆ దిశగా కృషి చేయడానికి ప్రయత్నిస్తామని గిరీష్ ప్రకటించారు.

పటిష్టమైన నిఘా, తనిఖీలను

నిరంతరం కొనసాగిస్తాం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల బ్యూరో : పేదల ఆహార భద్రతకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం రిసైక్లింగ్ ద్వారా అక్రమ మార్గాలకు తరలిపోకుండా నిరోధించేందుకు పటిష్టమైన నిఘా, తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలియజేశారు. శుక్రవార ఉదయం కలెక్టరేట్ వివేకానంద-పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రజా పంపిణీకి నిర్దేశించిన బియ్యం రిసైక్లింగ్, ఎగుమతులపై గత 15 రోజులుగా జిల్లాలో నిర్వహిస్తున్న రైస్ మిల్లులు, గొడౌన్లపై జరిపిన దాడులు, నిల్వల జప్తు, అక్రమ కార్యకలాపాల నిరోధానికి చేపడుతున్న కార్యాచరణ, వ్యవస్థలపై వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎస్ బియ్యం రిసైక్లింగ్ గురించి అందిన సమాచారాల ఆధారంగా గడచిన 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా 119 రైస్ మిల్లులు, 76 పెద్ద గొడౌన్లను జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాలఅధికారులఆధ్వర్యంలోతనిఖీలునిర్వహించడం జరిగిందన్నారు.ప్రతిమిల్లుకుసంబంధించిన బియ్యం నిల్వలు, సియంఆర్ డేటాలను తనిఖీచేసి అనుమానిత అక్రమ నిల్వల శాంపిళ్లను సేకరించి లాబొరేటరీ పరీక్షలకు పంపామనితెలిపారు.మొత్తం215కోట్ల రూపాయల విలువైన51,427 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసామని, ఇందులో 12,184 మెట్రిక్ టన్నుల బియ్యం లాబ్ పరీక్షలలో రిసైకిల్డ్ బియ్యంగా నిర్ధారణ అయిందని, మరో 11వేల టన్నుల బియ్యం నిల్వలకు సంబంధించి పరీక్షా నివేదికలు రావలసి ఉందన్నారు. నిల్వల తనిఖీతో బాటుప్రజాపంపిణీ బియ్యం పౌష్టికతను పెంచేందుకు కలుపుతున్న కెర్నెల్స్ వల్ల రిసైక్లింగ్ బియ్యాన్ని పరీక్షలలో సులువుగా గుర్తించవచ్చునని ఆయన పేర్కొన్నారు. నిర్ధారణ జరిగిన అక్రమ బియ్యం నిల్వలకు పాల్పడినవారిపై కేసులు నమోదు చేసామని, అలాగే పిడిఎస్ బియ్యం అక్రమ తరలింపు గొలుసుకట్టు వ్యవస్థలో బియ్యం కొనుగోలుదారుల నుండి ఎగుమతిదారుల వరకూ పాత్రధారులందరినీ గుర్తించి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలియజేశారు. బియ్యం రిసైక్లింగ్ గురించిఅందినసమాచారంఅందినపుడేకాకుండా, అనుమానిత నిల్వలపైరాండమ్‌గా ఆకస్మిక దాడులు కూడా నిర్వహిస్తున్నామని, ఈ నిఘా, తనిఖీలను అక్రమాలను పూర్తిగా అరికట్టేవరకూ కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. పాలిష్ చేసిన పిడిఎస్ బియ్యం

విదేశాలకు ఎగుమతి యాంకరేజి పోర్టు ద్వారానే జరుగుతున్నట్లు గుర్తించామని,ఈ అక్రమకార్యకలాపాలనిరోధానికిపోర్టు, కస్టమ్స్,పోలీస్, పౌరసరఫరాల తదితర 8శాఖల సమన్వయంతో ప్రత్యేక తనిఖీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ందులో భాగంగా పోర్టుకు చేరుకునే ప్రధాన రహదారులు, పోర్టు లోపల పిడిఎస్ రిసైక్లింగ్ బియ్యాన్ని గుర్తించేదుకు తగు శిక్షణ కల్పించిన అధికారులు, సిబ్బందితో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు చేపట్టిన చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు, కత్తిపూడి, తునిలలో 13 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసామని తెలియజేసారు.

ఈ కౌంటర్ల ద్వారా కందిపప్పును కేజీ 160 రూపాయలకు, స్టీమ్డ్ రైస్49 రూపాయలకు,రారైస్ 48రూపాయలకు విక్రయిస్తున్నామన్నారు. అలాగే పెరుగుతున్న కూరగాయల ధరల నియంత్రణకు డిమాండు, సరఫరా అంశాలను నిత్యం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు గైకొంటున్నామని జెసి తెలియజేశారు.ఈ సమావేశంలో డిఎస్ఓ ఎం.వి.ప్రసాద్, డియం-సివిల్ సప్లయ్స్ బాల సరస్వతి,సమాచార శాఖ డిడి డి.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.3,00,000లు విరాళం

అన్నవరం,మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విజయనగరం వాస్తవ్యులు అనుమలశెట్టి సాయి, సరస్వతి రూ.3,00,000 విరాళం చెక్కు రూపంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.రామచంద్ర మోహన్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ దామర్ల కృష్ణారావు పాల్గొన్నారు.

ముమ్మిడివరం నగర పంచాయితీ

ఆర్.ఒ.సి. నెం: 125/2024/ఇ1 తేది. 12.07.2024

ఇప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ముమ్మిడివరం నగర పంచాయితీ, ఇంజనీరింగు విభాగమునకు సంబంధించి ప్రత్యేక నిధులతో అన్నా క్యాంటీన్ లిపేర్లు నిమిత్తం రూ.7.00 లక్షల అంచనాలతో ఇప్రొక్యూర్‌మెంట్ ద్వారా షార్టు టెండర్లు పిలువబడినవి.

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేదీ :
15-07-2024 ఉదయం గం॥ 11.00ల నుండి

బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ఆఖరు తేదీ :
18-07-2024 సాయంత్రం గం॥ 4.00ల వరకు

బిడ్ డాక్యుమెంట్ తీసుకొనుటకు ఆఖరు తేదీ :
18-07-2024 సాయంత్రం గం॥ 5.00ల వరకు

మిగిలిన వివరముల కొరకు కార్యాలయ పని వేళలలో ఇంజనీరింగు విభాగము నందు సంప్రదించగలరు.

సం.// జి.వెంకటరామిరెడ్డి
కమిషనరు,
ముమ్మిడివరం నగర పంచాయితీ

జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి శుక్రవారం షాద్ నగర్‌కు చెందిన బి. మల్లిఖార్జున్, వాణి దంపతులు స్వామివారిని దర్శించుకొని రూ.55,555.50లు విరాళం అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఈవో కృష్ణ చైతన్య, సిబ్బంది స్వామివారి చిత్రపటం, చరిత్ర పుస్తకం అందించారు.

కారు బీభత్సం, వ్యక్తికి తీవ్ర గాయాలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ పరిధి స్టేషన్ సెంటర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అతివేగంతో వచ్చిన ఓ కారు శుక్రవారం మధ్యాహ్నం బీభత్సం సృష్టించింది. ప్రమాదంలో సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామానికి చెందిన కట్ట నూకరాజు (45) తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. హుస్సేన్ పురం ఆయిల్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న నూకరాజు సామర్లకోటలో పని నిమిత్తం వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్తుండగా కారు అతివేగంగా వచ్చి నూకరాజును ఢీ కొట్టుకుంటూ వెళ్తూ ఫ్లైఓవర్ బ్రిడ్జి రైలింగ్ ఢీకొని ఆగింది. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి స్థానికుల సహాయంతో హుస్సేన్ పురం తెలుగుదేశం నాయకులు చల్లా బుజ్జి తదితరులు తరలించారు. కాగా కారు లోని వ్యక్తులు సంఘటనా స్థలం నుంచి పరారైనట్లు పలువురు పేర్కొంటున్నారు.

మహిమాన్విత క్షేత్రం 'అపర్ణాదేవి ఆలయం'

– దేశంలోనే ఏకైక అపర్ణా దేవి ఆలయం

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : భారతదేశంలోనే ఏకైక అపర్ణా దేవి ఆలయం అక్కడ కొలువుదీరింది. దేశంలో మరెక్కడా ఈ ఆలయం కనబడదు. ఉత్తరాదిన అపర్ణ దేవి పరమశివుడుని వివాహం చేసుకున్న ప్రదేశం ఉంది గాని అమ్మవారి విగ్రహం మాత్రం లేదు. అలాంటి పవిత్ర మహిమాన్విత క్షేత్రం వద్ద రాజకీయం చేయడంపై భక్తులు మండిపడుతున్నారు. ఈ ఆలయ వైశిష్టత తెలిసి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్నప్పటికీ ఈఆలయాన్నిఅర్చకులు అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దారు. అమ్మవారి మహిమ గురించి పెద్ద ఎత్తున ప్రచారం జరగడంతో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దీనికి తోడు ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే తాలూకాలో ఈ ఆలయం ఉండడంతో ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరుగుతోంది.

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో శ్రీ అపర్ణాదేవి ఆలయం కొలువు దీరింది. ఆలయ అర్చకులు ఆకొండి ప్రభాకరశాస్త్రి కథనం ప్రకారం ఈ అమ్మవారి గురించి కార్తీక, స్కంద పురాణంలో చెప్పబడింది. లలితా సహస్రనామ పారాయణంలో కూడా అమ్మవారి ప్రస్తావన ఉంది.ఓభక్తునికి అమ్మవారు కలలో కనిపించి తాను కలలో కనిపించిన విధంగానే విగ్రహం ప్రతిష్టించాలని ఆదేశించారని, దీనితో ఇలాంటి మూర్తిని తీర్చిదిద్దేందుకు ఎక్కడెక్కడో తిరిగి ఎందరో కళాకారులతో చర్చించి ఓ బొమ్మ వేయించి అనంతరం తిరుపతిలో ఈ విగ్రహాన్ని తయారు చేయించి ప్రతిష్టించారని స్థల పురాణం చెబుతోంది. పార్వతి దేవి అవతారం ఆనంతరం అపర్ణాదేవిగా వెలిసిందని చెబుతారు.నాటినుంచి నేటి వరకు ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ వస్తోంది. శివ పంచాయతన ఆగమం ప్రకారం ఉండడంతో ప్రాంగణం మధ్యలో నాగేశ్వర స్వామి, స్వామికి వెనుక వైపు ఓ పక్క లక్ష్మీ గణపతి, మరోపక్క అపర్ణ దేవి, ముందు భాగంలో ఓ పక్క సూర్యనారాయణమూర్తి, మరోపక్క లక్ష్మీ హయగ్రీవులు కొలువుదీరారు. 365 రోజులు మొదట సూర్య కిరణాలు ఇక్కడ సూర్యనారాయణస్వామి పాదాన్ని తాకడం మరో విశిష్టత. శ్రీ నాగేశ్వర సమేత అపర్ణ దేవి కావడంతో నాగేశ్వరస్వామి లింగ రూపంలో దర్శనమిస్తారు. ఇంతటి అద్భుతమైన ఆలయాలు దేశంలో మరెక్కడా లేవని ఇక్కడికి వస్తున్న భక్తులు చెబుతున్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం, పౌర్ణమి, ఇలా ప్రత్యేక దినాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కుంకుమ పూజలకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. ఈ ఆలయాన్ని పూర్తిగా దాతలు, గ్రామస్తులు, భక్తుల సహకారంతో అర్చకులు ప్రభాకర్ శాస్త్రి సోదరులు వైభవపేతంగానిత్య దీప ధూప నైవేద్యాలతో నిర్వహిస్తున్నారు.

దేవీ నవరాత్రులు, అదేవిధంగా ఈ ఆలయం పక్కనే సుబ్రహ్మణ్యస్వామి స్వయంభుగా వెలియడంతో షష్ఠి వేడుకలు, మంగళ, శుక్రవారాలు, పౌర్ణమి, మిగిలిన పర్వదినాలలో వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఆలయ ప్రాంగణంలో ఉన్నఐదుఆలయాలలో అర్చకులు నియమనిష్ఠలతో పూజాదికాలు నిర్వహిస్తుండడంతో యంత్ర తంత్ర మంత్ర విధానాలకు దేవుడు ప్రపంచ ప్రఖ్యాతిగాంచాడని గ్రామస్తులు చెబుతున్నారు. ఎవరికి ఎన్ని కష్టాలు ఉన్నా, ఐదు శుక్రవారాలు అమ్మను దర్శించుకుంటే అన్ని కష్టాలు తొలగిపోతాయని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు చెబుతున్నారు. దీంతో శుక్రవారంఈప్రాంతమంతా భక్తులతో కిటకిటలా డింది. గ్రామస్తులు, దాతలు ప్రతి మంగళ, శుక్రవారంలలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఆలయాన్ని సందర్శించాలని అర్చకులు ప్రభాకర్ శాస్త్రి కోరారు.ఇంతటి మహిమాన్వితమైన ఆలయంలో పట్టు కోసం రాజకీయం జరుగుతోంది. ఇది భక్తులను ఒకింత అసహనానికి గురి చేస్తోంది. ఇది ప్రైవేట్ఆలయం. దేవాదాయశాఖఒకఅర్చకునికి మాత్రమే నిత్య దీప దూప నైవేద్యంగా కేవలంనేలకు5 వేల రూపాయలు ఇస్తోంది. మిగిలిన ఖర్చుఅర్చకులు, భక్తులు, దాతలు పెట్టుకుని వైభవోపేతం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయం ఎదుట అతిపెద్ద కోనేరు. కోనేరు మధ్యలో ఓ వైపు తపస్సు భంగిమలో ఉన్న అపర్ణాదేవి, మరో పక్క నాగేశ్వర(శివుడు)స్వామి నిలువెత్తు రూపంలో కొలువుదీరారు. పైగా ఇక్కడ అమ్మవారు మూలవిరాట్టు ఒంటి కాలిపై తపస్సు చేస్తున్న తరహాలో ఉంటుంది. ఇలాంటి విగ్రహం దేశంలో మరెక్కడా లేదు. అందుకోసమే భక్తులు ఇక్కడికి తరలి వస్తారు. పార్వతి దేవి అవతారం చాలించిన తర్వాత శివుడి కోసం అపర్ణాదేవి తపస్సు చేస్తున్న భంగిమ ఇది. అదేవిధంగా పార్వతీదేవి కోసం నాగేశ్వరస్వామి తపస్సు చేసారని అందుకే అపర్ణ సమేత నాగేశ్వరస్వామి ఆలయం నిర్మించబడిందని చెబుతారు. ఇదిలాఉంటే గతంలో ఐదేళ్లపాటు వైసీపీ నాయకులు ఆలయ ధర్మకర్తలుగా పెత్తనం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు తమకి పెత్తనం కావాలంటే తమకి కావాలని జనసేన, టిడిపి నాయకులు వివాదానికి దిగారు. పోలీస్ స్టేషన్ వరకు కేసు వెళ్లింది. ప్రస్తుతంఇది జనసైనికులకు అప్పగించారు. తమ పరిస్థితి ఏమిటి అంటూ ఆలయం బయట తెలుగుదేశం పార్టీ నాయకులు ఆందోళన చేస్తున్నారు.దేశంనలుమూలలనుంచిఆలయాన్ని సందర్శించేందుకు భక్తులు తరలి వస్తున్నారు. ముఖ్యంగా శుక్రవారంరోజు కుంకుమ

పూజలకు వందల సంఖ్యలో భక్తులు వచ్చారు. ఇందులో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే అధికంగా ఉన్నారు. నియమ నిష్ఠలతో అమ్మవారి పారాయణతో లోపల పూజలు జరుగుతుంటే బయట కార్యకర్తలు నినాదాలు ఇవ్వడం ఈ రాజకీయం ఏమిటంటూ వారు మండిపడడం కనిపించింది. ఇప్పటికైనా ఇక్కడ దీక్షలు చేస్తున్నవారు ఆలయానికి దూరంగా పెట్టుకుని తమకు సహకరించాలని భక్తులు కోరుతున్నారు. ఆలయం అర్చకులు మాత్రం తమకేమీ సంబంధం లేదన్నట్లుగానే తమపనితాము చేసుకుపోతున్నారు. అదేవిధంగా దాతలు కూడా తమకు పెత్తనంతో పనిలేదు.

ఆలయఅభివృద్ధికి సహకరిస్తామం టున్నారు. గ్రామస్తులు కూడా వచ్చిన వారందరికీ శుక్రవారం అన్నదానం నిర్వహించి తమ భక్తి ప్రభతులు చాటుకున్నారు. టిడిపి, జనసేన నాయకులు కూర్చుని మాట్లాడుకుని ఆలయం వివాదాన్ని పరిష్కరించుకోవాలని భక్తులు సూచిస్తున్నారు.లేదా దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవాలని కూడా కోరుతున్నారు. మొత్తం మీద ప్రతి హిందువు తమ జీవితంలో ఒక్కసారి అయినా దర్శించాల్సిన పవిత్ర పుణ్యక్షేత్రం అపర్ణ దేవి ఆలయం.ఈఆలయానికివెళ్లాలంటే పిఠాపురానికి రైలు మార్గముంది. అదేవిధంగా కాకినాడ, రాజమండ్రి, విశాఖ తదితర అన్ని ప్రాంతాల నుంచి రోడ్డు రవాణా సౌకర్యం ఉంది. కాకినాడ నుంచి ఆటోల ద్వారా కూడా భక్తులు వస్తారు. రోడ్డు, రైలు మార్గముండడం, రాజమండ్రికి విమానం ద్వారా వచ్చి అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా వచ్చేందుకు ప్రత్యేక వాహనాలు ఉన్నాయి. గ్రామంలో అడిగిడగానే భక్తులు తమ గ్రామంలోని అమ్మవారి కోసం విచ్చేస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు సమకూరుస్తారు. ఇక ఆలయంలో అర్చకులు భక్తులనే దేవుడిగా భావించి పూజలు చేస్తారు.అంతటి మహిమాన్విత క్షేత్రం తాటిపర్తి అపర్ణ దేవి ఆలయం.

వర్షం కారణంగా ప్రమాదవశాత్తు రైతు కూలీ మృతి

– పచ్చగడ్డి మోపు మీద పడటంతో విరిగిన వెన్నుముక

పెరవలి, మేజర్ న్యూస్ : ఖండవల్లి గ్రామ కాపురస్తుడైన భీమనాది సోమేశ్వరరావు, తండ్రి శేషారావు, వయస్సు. 46 సం.లు, కులం:కాపు అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు పెరవలి ఎస్సై ఏజిఎస్ మూర్తి తెలియజేశారు. మృతునికి వివాహం అయి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు సోమేశ్వరరావు వ్యవసాయ కూలీగా మరియు గేదెల మేపుకొని జీవిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. జూలై 9 వ తేదీన సాయంత్రం గోదావరి లంక పొలాల్లోకి పచ్చ గడ్డి కోసుకుని, పచ్చగడ్డి మోపు నెత్తిపై పెట్టుకుని గోదావరి గట్టు వెంబడి నడుచుకుంటూ వస్తుండగా వర్షం కురవడం వల్ల గట్టుపై బురధగా ఉండి, ఆ బురద లో కాలు వేయగా,ప్రమాదవశాత్తు జారీ కిందపడిపోయినట్లు తమకు తెలియ వచ్చిందని ఈ ప్రమాదంలో అతనికి వెన్నుముకకి బలమైన గాయం అవ్వగా ముందుగా తణుకు నిమ్మగడ్డ అచ్యుతరామయ్య హాస్పిటల్ కి, తదుపరి మెరుగైన వైద్య నిమిత్తం రాజమండ్రి హాస్పిటల్‌కి తీసుకుని వెళ్ళినట్లు ఎస్సై ఏజిఎస్ మూర్తి అన్నారు. అక్కడ నయం కాకపోవడం వలన పరిస్థితి విషమించడం వల్ల జూలై 12వ తేదీ శుక్రవారం ఇంటికి తీసుకొచ్చేసినట్లు. జూలై 12వ తేదీ నతెల్లవారుజామున చనిపోయినట్లు అతని భార్య అయిన భీమనాది రాణి ఇచ్చిన రిపోర్టు పై పెరవలి ఎస్ఐ ఏజిఎస్ మూర్తి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిడ్డే మీల్ తనిఖీ చేసిన ఎంఈఓలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా అమలు చేస్తున్న పిఏం పోషణ మిడ్డేమీల్ పథకాన్ని విద్యార్థుల ందరూ సద్వినియోగం చేసి కానేలా ఉపాధ్యాయులు పేరెంట్స్ కృషి చేయాలని ఎం యి ఓ 1 వై శివ రామ కృష్ణయ్య తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పి ఎం శ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామ పురంను ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు.పదార్థాలు స్వయంగా రుచి చూడడంతో పాటు,విద్యార్థులకు వడ్డించారు. పాటశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని

ఎం యి ఓ.2 పి.పుల్లయ్య అన్నారు. ప్రభుత్వం పిఏం మహా పోషణ్ పేరిట ప్రతిష్టాత్మకంగా పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సామర్లకోట మండల విద్యాశాఖ అధికారి 2 పి.పుల్లయ్య పేర్కొన్నారు.శుక్ర వారం మధ్యాహ్న భోజన సమయంలో స్థానిక మున్సిపల్ కరప ట్యాంక్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. విద్యార్థులు క్రమపద్ధతిలో ఎండిఎం తీసుకొనే విధానం పరిశీలించారు. పోషకాలతో కూడిన ఎండిఎంను ప్రతి ఒక్కరూ తీసుకొనేలా హెచ్ ఎం,టీచర్లుతో పాటు పేరెంట్స్ కూడా శ్రద్ధ చూపడం అవసరం అన్నారు.భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనోజ, టీచర్.దేవి తదితరులున్నారు.

పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాల పంపిణీ

రామచంద్రపురం,మేజర్న్యూస్ : స్థానిక వైయస్సార్ నగర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పురపాలక ప్రభుత్వ పాఠశాలలో 60మంది పేద,బడుగు, బలహీన విద్యార్థులకు దాతలైన ద్రాక్షారామ శంకర్ నారాయణ, బాలాజీ బుక్ షాప్, రామచంద్రపురం లావణ్య, సంస్వతి బుక్ షాప్స్ మరియు హెల్పింగ్ లిటిల్ స్మైల్ పలివెల వెంకట్ సహకారంతో పుస్తకాలు, పెన్నలు, అట్టలు ,పెన్సిల్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అబ్రహం లింకన్, నెల్సన్ మండేలా స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులని కొనియాడారు. ప్రజా సంఘాల నాయకులు చేతుల మీదగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీరాములు, పి.వై.ఎల్. అంబటి కృష్ణ, పిడిఎస్‌యు కరిపోతుల నవీన్, చింతా రాజారెడ్డి, ఎస్. దుర్గాప్రసాద్, ఎం.సాయి, ఉపాధ్యాయులు బి.వి.హనుమాన్, బి.కృష్ణ, దేవుల ప్రసన్న తదితరులు చేతులమీదగా ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

సైన్స్ సెంటర్‌ను పరిశీలించిన డిఇఓ మరియు నెదర్లాండ్స్ బృందం

పెద్దాపురం,మేజర్న్యూస్: పెద్దాపురం పట్టణంలో స్థానిక రామారావు పేటలో గల అల్లంరాజు ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో, క్రియ స్వచ్ఛంద సంస్థ అసోసియేషన్‌తో బుద్దా శ్రీనివాస్ ఆధ్వర్యంలో గల యాక్ట్ సైన్స్ సెంటర్ నందు ప్రతీ ఆదివారం ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు పాఠ్యాంశాల ప్రయోగాలను ఉచితంగా నేర్పిస్తున్నందున సైన్స్ సెంటర్‌ను కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్, ఉప విద్యాశాఖాధికారి డిసిఇబి సెక్రటరీ, నెదర్లాండ్ దేశ ఎంబసీ నుండి యోస్ట్ గైర్ (హెడ్ ఆఫ్ ఎకానమీ సెక్షన్), ఇమ్మీ స్మిత్స్ (పాలసీ అడ్వైజర్), కిరణ్ మధునా పంతుల (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, గ్రైజిబియా), తదితరులు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు తెలుపుతూ పిల్లలకు ఉచితంగా ప్రయోగం నేర్పించడం స్ఫూర్తిదాయకంగా ఉందని, సైన్స్‌ను చేతులతో చేయడం, నేర్చుకోవడం ద్వారా పిల్లలు శాస్త్రీయ ఆలోచనకు పదును పెట్టినట్లు అవుతుందని వారి అభిప్రాయం తెలిపారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల ఎంఇఓ జోసెఫ్, చిన్నారావు, క్రియ కార్యదర్శి జగన్నాధం, పిసిసి అధ్యక్షులు కూనిరెడ్డి అరుణ, పూజిత సూర్యశ్రీ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గరికిపాటి డవలపర్స్ మాయపై రెవిన్యూ కన్నెర్ర

ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో : తూర్పుగోదావరి జిల్లాలోని రుడా పరిధిలో గరికిపాటి డవలపర్స్ గ్రీన్ విలేజ్ పేరుతో బరితెగించి దాదాపు 45 యకరాలలో ఫామ్ ల్యాండ్ పేరుతో వ్యవసాయ భూమిని పాక్షికంగా భూమార్పిడి చేసి చాలా యకరాలను వ్యవసాయ భూమిగానే రెవిన్యూ రికార్డుల్లో ఉంచిఎపివ్యవసాయ చట్టం–2006కి, ఎంఎయుడిఎ వ్యతిరేకంగా తామే ప్రభుత్వం తాము ఏది చేస్తే అదే చట్టం అన్నట్లుగా గరికిపాటి డెవలపర్స్ వ్యవహరించారు. రుడాలోని, పంచాయితీలోని అధికారులను డబ్బుతో కొనేశారు.గత పెద్దాపురం ఆర్‌డివో మల్లిబాబు కు భూమార్పిడి చేసినందుకు రూ.30 లక్షలకు పైగా ముట్టజెప్పినట్లు విశ్వసనీయ సమాచారం.అప్పటి తహసిల్దార్, అప్పుడు,ఇప్పుడు విధులు నిర్వహిస్తున్నవిఆర్‌వోకికూడా తెలియకుండా గ్రామ రెవెన్యూ అధికారిగా అతని ప్రాథమిక నివేదిక లేకుండా సర్వే నెం. 367/2, 368/1, 369, 370/2, 372/1, 372/2, 368/3 లలో 15.54 యకరాలను భూమార్పిడి చేసినట్లు రికార్డులు బయటకు వచ్చాయి. ఈ భూమార్పిడి చేసిన భూమిని యర్ర కంకరతో మాత్రమే నింపి వుంచారని.. వ్యవసాయ భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా రోడ్లు, డ్రెన్లు, సింగిల్ బెడ్‌రూమ్ కాటేజీలు నిర్మించారని చెబుతున్నారు. ఏది ఏమైనా మరో నాలుగు రోజుల్లో రెవిన్యూ బృందం విచారణ పూర్తి అవుతుంది. నిజాలు అక్రమాలు వెలుగులోకి వస్తాయి.ఎంత మేర అక్రమాలు జరిగాయో అన్న నిగ్గు తేలనుంది. అప్పటివరకు వేచి చూద్దాం..

సామాన్యుడికి అందుబాటులో నిత్యావసర సరుకుల ధరలు

– చర్యలు తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం
– ఎమ్మెల్యే వనమాడి

కాకినాడ, మేజర్ న్యూస్ : భారంగా మారిన నిత్యవసర సరుకుల ధరలను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతుబజార్లు, పెద్ద సంస్థాగత, రిటైల్ దుకాణాల వద్ద సరసమైన ధరలకే నాణ్యమైన సరుకులు విక్రయించే కార్యక్రమాన్ని శుక్రవారం కాకినాడ పట్టణం పరిధిలోని గాంధీనగర్ రైతు బజార్‌లో కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు..పౌరసరఫరాలు శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకునే క్రమంలో తొలిత పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక విధానంతో పాటు నేడు సామాన్య ప్రజలకు భారంగా ఉన్న నిత్యవసర సరుకుల ధరలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో గతంలో 181 రూపాయలు ఉన్న కందిపప్పును 160 రూపాయలకు, రూ.55.85 స్టీమ్డ్ బియ్యాన్ని రూ.49కి, రూ.52.40 ఉన్న సోనా బియ్యాన్ని 48 రూపాయలకు అందిస్తున్నామన్నారు. నిత్యవసర ధరలు ప్రజలకు భారం తగ్గించేలా కూటమి ప్రభుత్వం అంచెలంచెలుగా రైతు బజార్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. పట్టణాల పరిధిలో పెరిగిన జనాభా కనుగుణంగా రైతు బజార్లు ఏర్పాటు

చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. జనాభా ప్రాతిపదికన రైతులతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రైతు బజార్లు ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ నిత్యవసర సరుకులు అన్ని రైతు బజార్ లోని మాత్రమే కాకుండా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డీమార్ట్, స్పెన్సర్, రిలయన్స్, విజేత ఇతర మార్టుల్లో ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే కందిపప్పు, బియ్యం అందుబాటులో ఉచ్చడం జరిగిందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పో ఎంవీ ప్రసాద్, డీడీ అమృత్ సీహెచ్ ప్రసాదరావు, ఎంఎస్పో, ఎంహెచ్వోడి డా.పృధ్వీ చరణ్, గాంధీనగర్ రైతు బజార్ ఎస్టేట్ అధికారి వై.శివ, ఇతర మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎఎస్‌డి ఉమెన్స్ కళాశాల అభివృద్ధికి కృషి

– ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ అన్నవరం సత్యవతీ దేవి గవర్నమెంట్ బాలికల కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలోనే అన్నవరం సత్యవతీదేవి గవర్నమెంట్ బాలికల జూనియర్ కళాశాల ఆదర్శంగా ఉండే విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు.శుక్రవారం కాకినాడ అన్నవరం సత్యవతీ దేవి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు నోటు పుస్తకాలు కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి రాజు అధ్యక్షతన ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమెన్స్ కాలేజీలో సీటు కోసం డిమాండ్ అధికంగా ఉండేదని క్లాస్ రూమ్ లేకపోవడం వలన సీట్లు సర్దుబాటు చేయవలసిన పరిస్థితి నెలకొందన్నారు. గతంలో తాను అధికారంలో ఉన్నప్పుడు కళాశాలకు నూతనంగా బిల్డింగు ఏర్పాటు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే విద్య కు అధిక ప్రాధమిక ఇవ్వడం జరుగుతుందని, రాబోయే కాలంలో కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి అనంతలక్ష్మి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మూర్తి రాజు, దన కృష్ణ, ఎం. సువర్చల, ఎం.వసంత, ప్రమీల రాణి, టీడీపీ నాయకులు చొక్కా గిరి, బడే కృష్ణ, సాయినాథ్, చంటి, మౌళి, ప్రవీణ్, సప్తగిరి, కోనాడ ప్రకాష్, గంటి కుసుమహరి, ఏ.సత్యానందరావు, కె.ఎస్. ప్రసాద్, నాగేశ్వరావు పాల్గొన్నారు.

కిట్స్‌లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు

– పాల్గొన్న డిఎస్‌పి కె.లతాకుమారి

పెద్దాపురం రూరల్, మేజర్న్యూస్ : పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం పెద్దాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.హరనాథరెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం డిఎస్‌పి కె.లతాకుమారి పాల్గొని మాట్లాడుతూ నేటి యువతరం ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తగిన రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. అలాగే హెల్మెట్, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె

సూచించారు. నేటి యువత ఆకతాయి పనుల వలన రోడ్డు ప్రమాదాలలో దుర్మరణం పొందుతున్నారని, ప్రతీ ద్విచక్ర వాహనం నడిపేటపుడు హెల్మెట్ ధరించాలని, ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, పెద్దాపురం సిఐ వై.రవి కుమార్, ఎస్సై వెలుగుల సురేష్, తిరుపతి సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, టిడిపి మండలాధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు, కిట్స్ కళాశాల ఏఓ పెదకాపు, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు, పలువురు సామాజిక కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, డిఎస్‌పి కె.లతాకుమారిని పుష్పగుచ్ఛంతో ఆహ్వానించి స్వాగతం పలికారు.

ఉసులుమర్రు ఇసుక స్టాక్ పాయింటును సందర్శించిన ఆర్టీవో కొవ్వూరు జమీర్

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామంలో గల ఇసుక స్టాక్ పాయింట్ ను కొవ్వూరు రవాణా శాఖ అధికారి మహమ్మద్ జమీర్ జూలై 12వ తేదీ శుక్రవారంపరిశీలించారు స్టాక్ పాయింట్ వద్ద ఉన్న అధికారులను ఎక్కడ నుండి లోడింగ్ అన్లోడింగ్ కు ఉపయోగిస్తున్న ట్రాక్టర్లు లారీల వివరాలు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా ఉసులుమర్రు ఇసుక స్టాక్ పాయింట్ ను సందర్శించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఉసులుమర్రు ఇసుక స్టాక్ పాయింట్ వద్ద పరిశీలకులుగా ఉన్న రీ సర్వే డిటి సన్నీ బాబు, ఉసులుమర్రు విఆర్ఓ సుబ్బారావు, తీపర్రు విఆర్ఓ పి రవికుమార్, పిట్టల వేమవరం విఆర్ఓ పి శ్రీనివాసరావు, కానూరు అగ్రహారం విఆర్వో కే త్రిమూర్తులు, ఉసులు మరియు వీఆర్ఏ నారాయణస్వామి, తీపర్రు వీఆర్ఏ కాశీ విశ్వనాథం, పెరవలి పోలీస్ ఎస్ చిన్నయ్య తదితరుల లను ఆర్టీవో మహమ్మద్ జమీర్ కలసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ సర్వే డీటీ సన్నీ బాబు మాట్లాడుతూ ఐదు ట్రాక్టర్లు సుమారు 20 టన్నుల ఇసుక ఇసుక లోడింగ్ చేయడం జరిగిందన్న లోడింగ్ చేయడం జరిగిందన్నారు.

పెద్దాపురం డివిజన్‌లో వర్షపాతం వివరాలు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం డివిజన్‌లోని 11 మండలాలలో శుక్రవారం ఉదయం నమోదైన వర్షపాతాల వివరాలు. కోటనందూరు మండలం 24.6 మి.మీ., తుని 5.2 మి.మీ., రౌతులపూడి 51.2 మి.మీ., శంఖవరం 22.0 మి.మీ., ఏలేశ్వరం 12.8 మి.మీ., జగ్గంపేట 10.2మి.మీ., కిర్లంపూడి 22.6 మి.మీ., ప్రత్తిపాడు 32.8 మి.మీ., తొండంగి 15.2 మి.మీ., పెద్దాపురం 8.6 మి.మీ., గండేపల్లి 8.6 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

గిరిజన విద్యాలయాల్లో సమస్యలు పరిష్కరించాలి

– ఉపాధ్యాయ ప్రతినిధులతో ఐటీడీఏ పీవో సమావేశం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంక్షేమ పాఠశాలలు, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. స్థానిక ఐటిడిఏ సమావేశం హాలులో ఏజెన్సీ ఏడు మండలాలకు సంబంధించి వివిధ పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించే విధంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ ఉపాధ్యాయుల సంఘాల నాయకులు సమస్యలు తెలియజేయాలని ప్రాజెక్ట్ అధికారి కోరారు. ఏజెన్సీలో ప్రతీ ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎంను నియమించాలని, జిఓ ఒకటి ప్రకారం అర్హులైనవారికి ఏజెన్సీ డీఈవో గా ప్రమోషన్ కల్పించాలని, ఆశ్రమ పాఠశాలల్లో కరెంటు సమస్యలు రాకుండా మూడు మండలాలకు ఒక ఎలక్ట్రిషన్ నియమించాలని కోరారు. కాగా 77 మంది సెకండ్ గ్రేడ్ టీచర్లకు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, కొంతమంది టీచర్లకు సి.ఎఫ్.ఎం.ఎస్. సమస్యల వలన జీతాలు రావడం లేదని, ఈ సమస్య పరిష్కరించాలని కోరారు. అలాగే ఖాళీ అయిన సబ్జెక్టు టీచర్లను ఎప్పటికప్పుడు ప్రమోషన్లపై అర్హులైనవారితో నియమించాలని, డిఎల్ఎస్సి లో ఉన్న టీచర్ల సమస్యలు పరిష్కరించాలని, అర్హులైన వారికి జూనియర్ లెక్చరర్ గా ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఏజెన్సీలో స్పెషల్ డిఎస్సి ఏర్పాటు చేయాలని, గిరిజన యువతీ యువకులు టీచర్ ట్రైనింగ్ అయిన వారికి డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అర్హులైన వారికి ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం. ప్రమోషన్ కల్పించాలని కోరారు. విద్యార్థులకు పుస్తకాలు నోట్ బుక్స్ సకాలంలో సరఫరా చేయాలని, కొన్ని పాఠశాలలకు ట్రంకు పెట్టెలు బెంచీలు సరఫరా చేయాలని, కొన్ని పాఠశాలలలో పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పనులు పూర్తి చేయించాలని, ఏజెన్సీలో ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలు అస్వస్థతకు గురైనప్పుడు వెంటనే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎక్కడైనా విద్యార్థులు అనారోగ్యం గురైతే ఆసుపత్రికి తీసుకువెళ్లే విధంగా అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా విద్యార్థులు ఆరోగ్య పరిస్థితులు బాగోలేనప్పుడు రాజమండ్రి, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలకు తీసుకు వెళ్లినప్పుడు పేరెంట్స్ భోజన సదుపాయం ఏర్పాటు చేయాలని, ఆశ్రమ పాఠశాలలు చదువుతున్న బాల బాలికలకు ఎప్పటికప్పుడు వైద్య సదుపాయాలు అందించే విధంగా మొబైల్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, రాజవొమ్మంగి మండలం తాళ్లపాలెం గ్రామంలో ఆశ్రమ పాఠశాలను రాజవొమ్మంగిలో కలపడం జరిగిందని తిరిగి తాళ్లపాలెం గ్రామంలోనే ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఏజెన్సీలోని ప్రతి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటు చేయాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలలో కంప్యూటర్లు, జిరాక్స్ మిషన్లు మరమ్మతులు చేయించాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ గిరిజనులకు సంబంధించిన జీవో నెంబర్ 3 తిరిగి అమలుపరిచే విధంగా ప్రభుత్వానికి నివేదికలు ఐటీడీఏ సమర్పించాలని జీవో నెంబర్ 3 స్థానే జీవో ఏర్పాటు చేయాలని, రంపచోడవరం మండలం పెద్ద గెద్దాడ హైస్కూల్లో విద్యార్థులు 100 మంది ఉన్నారని అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని, ఐటీడీఏ పరిధిలో అన్ని ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల కొరకు స్పోర్ట్స్ పీట్ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె.రంగారావు, బి.మంగిరెడ్డి, కత్తుల ఆదిరెడ్డి, ఎం.కరుణ విలాస్, కె.సూరిబాబు, బి.కృష్ణ, వై.విల్టన్, యల్. వేణుగోపాల్, జి.భూషణం, కె.రాంబాబు, కె.ఆర్.పి. కుమార్, బి.ఆదిరెడ్డి తదితరులు ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలు, విద్యార్థులకు సంబంధించిన సమస్యలు ప్రాజెక్ట్ అధికారికి తెలియజేయడం జరిగింది. ఈ సమస్యలపై ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే స్పందిస్తూ విద్యార్థులకు ఎవరికైనా బావులేనప్పుడు ఆసుపత్రికి తీసుకు వెళ్లినవారి కుటుంబంలోనివారికి భోజన సదుపాయం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని ఉపాధ్యాయ శిక్షణ పొందిన యువతి యువకులకు కోచింగ్ ఇచ్చే విధంగా ప్రతిపాదన తయారు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 77 మంది ఆన్ ట్రేడ్ టీచర్లకు నిబంధన ప్రకారం ఇంక్రిమెంట్లు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా కొన్ని సమస్యలు ఇక్కడే పరిష్కరించడం జరుగుతుందని, ఇక్కడ పరిష్కారం కానివి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిఎంఆర్‌సి ఉపాధ్యాయుల కొరకు ఉపయోగించాలని కొంతమంది నాయకులు తెలియజేయడం జరిగిందని ఉపాధ్యాయులకు అవసరమనుకున్న ఎడల ఉపాధ్యాయులకు ఉపయోగించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామ తులసి, విజయశాంతి, ప్రసాద్, సూపరింటెండెంట్ బి.కిషోర్, సీనియర్ సహాయకులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, చక్రధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రంగస్థల నటుడు తాడి సుబ్బారెడ్డికి " కళా పురస్కారం "

అనపర్తి, మేజర్ న్యూస్ : నేటి ఆధునిక నాగరిక ప్రపంచంలో ఆదరణ కోల్పోతున్న నాటక రంగానికి పునర్జీవం పోస్తూ ఎందరో కళాకారులకు ఆదర్శంగా నిలుస్తున్న కళాకారుడు, నటుడు తాడి సుబ్బారెడ్డి కళా సేవ స్ఫూర్తిదాయకమని అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు కర్రి భామిరెడ్డి కొనియాడారు. కాకినాడ సూర్య కళా మందిరం లో అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పంపన దయానంద్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 24 వ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటికల పోటీ నిర్వహించారు. పరిషత్ అధ్యక్షులు కర్రి అచ్యుత రామారెడ్డి అధ్యక్షతన జరిగిన కళాకారుల పురస్కార ప్రధాన కార్యక్రమంలో అనపర్తి మండలం పొలమూరు గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు, రంగస్థల నటుడు, దర్శకుడు, కళా పోషకుడు తాడి సుబ్బారెడ్డి కి కళా పురస్కారం అందజేశారు . ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు కళలకు ఎంతో ఆదరణ ఉండేదని, ప్రస్తుత యుగంలో కూడా అదే స్థాయిలో ఆధునిక కళలకు ధీటుగా గ్రామీణ కళాకారులను ప్రోత్సహిస్తూ, నాటక ప్రదర్శనల ద్వారా కళారంగానికి సుబ్బారెడ్డి ఎనలేని సేవ చేస్తున్నారని ప్రశంసించారు. ఒక నటుడుగా జీవితాన్ని ప్రారంభించిన సుబ్బారెడ్డి అనేక నాటక ప్రదర్శనల ద్వారా ఎంతోమంది కళాభిమానుల మనసులు చూరగొన్నారని అన్నారు. నటనలో ఏ పాత్ర చేసినా దానికి న్యాయం చేయాలనే తపనతో కళామతల్లి సేవలో సుబ్బారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని వక్తలు కొనియాడారు. అనంతరం దుశ్శాలువా, పూలమాలలు, జ్ఞాపిక అందించి ఆయన్ని సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్ని జానకీరామ చౌదరి, గోపాల్ సూరాబత్తుల , విశిష్ట అతిథులుగా కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు కర్రి భామిరెడ్డి , కార్యదర్శులు పి. శివ ప్రసాద్, బి, పద్మనాభం, పడాల రవి, నాగిరెడ్డి సతీష్, కె. పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళా పురస్కారం అందుకున్న తాడి సుబ్బారెడ్డి కి పొలమూరు శ్రీ శారదా కళానికేతన్ ప్రతినిధులుసత్తి వీర్రాఘవరెడ్డి, మల్లిడి నాగిరెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి,తాడిసతీష్‌రెడ్డి,నల్లమిల్లికొండబాబు,అంగర వంశీకృష్ణ, కర్రి నాగేశ్వర రెడ్డి, తాడి సత్యనారాయణరెడ్డి, తాడి నాగిరెడ్డి, తాడి బుల్లబ్బాయి,సత్తి సత్యనారాయణ రెడ్డి, సత్తి సత్తి రెడ్డి, పాలకేంద్రం అబ్బు, మానేపల్లి మహేష్, డి.వనములు, నల్లమిల్లి చంద్రశేఖర్ రెడ్డి, సత్తిబాబు, శ్రీను,రామారెడ్డి అభినందనలు తెలిపారు.

సచివాలయ సేవలు మెరుగుపరచండి

– కార్పొరేషన్ కమిషనర్ జే.వెంకటరావు సూచన
– 50వ డివిజన్ సచివాలయం తనిఖీ

కాకినాడ, మేజర్ న్యూస్ : సచివాలయ ఉద్యోగులు మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు కోరారు. శుక్రవారం అయన 50బి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, రికార్డులను పరిశీలించారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని సూచించారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

– సమీక్షలో కమిషనర్ జే.వెంకటరావు

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, డయల్ యువర్ కమిషనర్ ద్వారా వచ్చే ప్రతి ఒక్క సమస్యకూ సత్వర పరిష్కారం అందించే దిశగా ఆయా విభాగాధిపతులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు సూచించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో గ్రీవెన్స్ ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారంపై అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఇప్పటివరకు వచ్చిన ప్రజా ఫిర్యాదులు, చేసిన పరిష్కారం, అపరిష్కృతంగా ఉంటే అందుకు గల కారణాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సోమవారం వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై ప్రతి శుక్రవారం సమీక్షిస్తామన్నారు. ఈ విషయంలో అన్ని విభాగాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, సమస్యను పరిష్కరించిన తర్వాత ఫిర్యాదుదారునికి సమాచారం అందించి వారి అభిప్రాయాన్ని కూడా తెలుసుకోవాలని సూచించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ ప్రారంభించిందన్నారు.

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. గ్రీవెన్స్ ద్వారా 23 సమస్యలు రాగా... 20 సమస్యలను పరిష్కరించామని మిగిలిన మూడు అంశాలు ఇంజనీరింగ్ విభాగం ద్వారా అంచనాలు రూపొందించి పరిష్కరించాల్సి ఉందన్నారు. సమావేశంలో కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, కార్యదర్శి ఎం ఏసుబాబు, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, డీసీపీ హరిదాస్, ఏసిపి నాగశాస్త్రులు, ఈఈ మాధవి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఏవో శిరీష్,ఆయా విభాగాల సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

'రంగరాయ'లో ఘనంగా ప్రారంభమైన ఎర్వినా 3.0

– మూడురోజులపాటు జరుగనున్న అండర్ గ్రాడ్యూయేట్స్ మెడికల్ కాన్ఫిరెన్స్

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఆడిటోరియంలో యువ వైద్య విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ నెల 12, 13, 14 తేదీలలో ఎర్వినా 3.0 పేరిట అండర్ గ్రాడ్యూయేట్స్ మెడికల్ కాన్ఫిరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఆర్.ఎం.సి వైస్ ప్రిన్సిపాల్స్ డా. దేవి మాధవి, డా. విష్ణువర్ధన్ తెలిపారు.

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఆడిటోరియంలో రంగరాయ స్టూడెంట్స్ రిసర్చ్ సోసైటీ ఆధ్వర్యంలో ఎర్వినా 3.0 అండర్ గ్రాడ్యూయేట్స్ మెడికల్ కాన్ఫిరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఎర్వినా కోర్ కమిటీ ప్రెసిడెంట్ డా. సందీప్ వర్మ అధ్యక్షత వహించగా ఆర్.ఎం.సి. వైస్ ప్రిన్సిపాల్ డా. దేవి మాధవి, డా. విష్ణువర్ధన్, డా. ఉమామహేశ్వరరావు డా. శ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. పాండు రంగ విఠల్, డా. కళ్యాణ్, డా.శివకళ్యాణి, కల్చరల్ సెక్రటరీ డా. శైలజ ముఖ్యఅతిథులుగా పాల్గొని ఎర్వినా 3.0 మెడికల్ కాన్ఫిరెన్స్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా డా. దేవి మాధవి, డా. విష్ణువర్ధన్ మాట్లాడుతూ మూడురోజులపాటు జరిగే కాన్ఫిరెన్స్‌లో పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, క్విజ్ కాంపిటీషన్, బేసిక్ మెడికల్ టెక్నిక్స్, సూచరింగ్ టెక్నిక్స్, సి.పి.ఆర్.లతో పాటు 23 వివిధ విభాగాలకు చెందిన వర్క్ షాప్‌లను నిర్వహించడంతోపాటు కల్చరల్ ఫీస్ట్ జరుగుతుందని చెప్పారు. నిత్యం చదువులో బిజిబిజిగా ఉండే అండర్ గ్రాడ్యూయేట్స్ మెడికల్ విద్యార్థులకు ఆట విడుపుగా విజ్ఞానంతోపాటు వినోదాన్ని పంచి ఇచ్చేందుకు రంగరాయ వైద్య కళాశాలలో మూడు సంవత్సరాల క్రితం తరుణ్‌కుమార్ సువారి మదిలో వచ్చిన ఆలోచనకు రంగారాయ స్టూడెంట్స్ రిసర్చ్ సోసైటీ ఏర్పాటు చేసి డి.ఎం.ఇ. డా. నరసింహం, డా. దేవి మాధవి ల సహకారంతో కార్యరూపం దాల్చి మొదటి ఎర్వినాను విజయవంతంగా నిర్వహించారు. అదే విదంగా రెండవ ఎర్వినా డా. అనిరుద్ బృందం 500 మందితో విజయవంతంగా నిర్వహించారన్నారు. విద్యార్థులు డా. సందీప్ వర్మ, డా. యశ్వత్, డా. అవన్ శర్మ మాట్లాడుతూ ఈ వర్క్‌షాపుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు హాజరైయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటి సభ్యులు డా. మనోజ్, డా. మహాలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరుకున్న గొల్లప్రోలు మంచినీటి వ్యవస్థ

– సురక్షిత మంచినీరు అందక ప్రజలకు ఇబ్బందులు

గొల్లప్రోలు,మేజర్‌న్యూస్ : పిఠాపురం నియోజకవర్గంలో 3 మండల కేంద్రాలు. పిఠాపురం, యు.కొత్తపల్లి, గొల్లప్రోలు కేంద్రాలుగా గత ప్రభుత్వాలు ప్రజల మంచినీటి అవసరాలకు పిఠాపురం మున్సిపాలిటీ పిఠాపురం రూరల్ కుమార్ పురం నుండి ఏర్పాటుచేసిన మంచినీటి బోర్లు గొల్లప్రోలు నగర పంచాయతీ కి గొల్లప్రోలు మండలం తాటిపర్తి నుండి గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సబనేరియబుల్ బోర్లు అప్పటినుండి ఇప్పటివరకు సుమారు 30 సంవత్సరాల నుండి గొల్లప్రోలు ప్రజల మంచి నీటి అవసరాలను తీరుస్తున్న బోర్లు వద్ద అదే గ్రామానికి చెందిన తాటిపర్తి మంచినీటి అవసరాలకు అదే ప్లేస్ లో నాలుగు బోర్లును వినియోగిస్తున్నారు. 1985 టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన బోర్లకు సక్రమంగా భూగర్భ జలాలు సామర్థ్యం తగ్గిపోవడంతో బోర్లు తరచూ రిపేర్లు వస్తూ చివరకు శిథిలావస్థకు చేరుకోవడంతో నగర పంచాయతీ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వంలో గొల్లప్రోలు ఏలేరు ఆయకట్టు పంట పొలాలకు సాగునీరు విడుదల చేసే ఏలేరు నీటి జలాలను గొల్లప్రోలు నగరవాసుల మంచినీటి అవసరాలను తీరుస్తున్న నగర పంచాయతీ అధికార యంత్రాంగం విరసి 2014 పాలకవర్గం, 2019 పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా రానురాను గొల్లప్రోలు ప్రజలకు మంచినీటి వ్యవస్థలు విరిగిపోయాయి. చివరకు 2023, 2024 సంవత్సరాల్లో గొల్లప్రోలు నగర పంచాయితీ అధికారులు సురక్షిత మంచినీరు అంది ఇవ్వలేకపోయారు. దీనికి తోడు గొల్లప్రోలు మంచినీటి ప్లాంట్ లో 8 మంది నుంచి 10 మంది వర్కర్స్ పనిచేయవలసిన గొల్లప్రోలు మంచినీటి ప్లాంట్లో దశాబ్దాల నుండి 4 మించి హౌస్ స్టోర్ వర్కర్స్ నియమించకపోవడంపై అక్కడ సిబ్బందికి ఇటువంటి సెలవులు గాని కనీస సౌకర్యాలు లేక గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నా కనీసం ప్రజలకు త్రాగునీరు ఇద్దామన్న ఆలోచన నగర పంచాయతీ పాలకవర్గానికి లేకపోవడం దురదృష్టకరమని గొల్లప్రోలు ప్రజలు వాటర్ ప్లాంట్ సిబ్బంది, అధికారులు, నాయకులు తీరుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మొరాలకించిన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజలకు సురక్షిత మంచినీరు అందువలన సంకల్పంతో బోర్లు ఫిల్టర్ బెడ్లు మరమ్మత్తు పనులు వేగవంతం చేశారు. దీనిలో భాగంగా గొల్లప్రోలు నగర జనాభా అధికంగా పెరగడంతో మంచినీటి సామర్థ్యం పెంపొందించే వాటర్ ప్లాంట్ ను ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలని డిప్యూటీ సీఎంను గొల్లప్రోలు ప్రజలు కోరుతున్నారు.

ఆక్రమణలపై కఠిన చర్యలు

– కమిషనర్ వెంకటరావు హెచ్చరిక

కాకినాడ, మేజర్ న్యూస్ : కార్పొరేషన్ స్థలాలను ఆక్రమించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు హెచ్చరించారు. స్థానిక జయేంద్రనగర్ ప్రాంతంలో కార్పొరేషన్ స్థలాన్ని ఆక్రమించి చేసిన నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బంది శుక్రవారం తొలగించారు. ఈ కార్యక్రమాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంక్రోచ్మెంట్ చట్టం ప్రకారం కార్పొరేషన్ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేయడం నేరమన్నారు. అటువంటి వ్యక్తులు స్వచ్ఛందంగా నిర్మాణాలు తొలగించాలని ఆదేశించారు. లేని పక్షంలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఆక్రమణలు తొలగించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్పొరేషన్ తరపున ఆక్రమణలను తొలగించే క్రమంలో జరిగే నష్టాలకు యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలోనే మున్సిపల్ స్థలాల్లోని ఆక్రమణలపైప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

ఖాళీ స్థల యజమానులకు నోటీసులు...కొన్ని ఖాళీ స్థలాల్లో చెత్త, నిలువనీరు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటిని తక్షణమే తొలగించాల్సిందిగాఆయాస్థల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు తెలిపారు. స్థలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల దోమల వృద్ధి చెంది ప్రజారోగ్యానికి భంగకరంగా మారి, అనేక సీజనల్ వ్యాధులకు కారణమవుతున్నాయన్నారు.ఈ విషయంలో స్థల యజమానులు స్పందించకపోతే జరిమానాలు విధించడంతోపాటు ఆయ స్థలాల్లోని చెత్తను నగరపాలక సంస్థ తరఫున తొలగించి అందుకు అయ్యే ఖర్చును వారి నుంచే వసూలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో జరుగుతున్న పూడికతీత పనులను కూడాకమిషనర్పర్యవేక్షించారు.కార్యక్రమంలోకమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృద్విచరణ్,శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీఇన్స్పెక్టర్‌లాజర్,ఆయా సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

పెదవేగి,మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.శుక్రవారం పెదవేగి మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వల్ల విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని దీనిపై దృష్టి పెట్టి ప్రతి గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సాధించాలని,మండలంలోని పలు గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని దీనిపై ప్రత్యేక చర్యలు తీసు కోవాలని ఎంపీడీవో వెంకటరమణను ఆదేశించారు. రామసింగవరం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే నీరు నిల్వ ఉందని దీనిపై వెంటనే చర్యలు చేపట్టి నీరు నిలవ లేకుండా పంచాయతీ సిబ్బందికి తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాత సత్యనారాయణ, యశ్వంత్ కుమార్, నవ్య హర్ష, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.